క్లుప్తంగా

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

శెట్టూరు: మండలంలోని యర్రబోరేపల్లి, కంబాలపల్లిలో శనివారం మంత్రి ఉషశ్రీచరణ్ గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీపీ లక్ష్మీదేవి, జెడ్పీటీసీ సభ్యుడు మంజునాథ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ శివన్న శుక్రవారం తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరుకావాలన్నారు.

నేడు కొత్త పింఛన్ల పండుగ

కళ్యాణదుర్గం: స్థానిక మార్కెట్ యార్డులో శనివారం కొత్తగా మంజూరైన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు మున్సిపల్ కమిషనర్ వెంకటేశులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ హాజరవుతారన్నారు. అధికారులు, పార్టీ నాయకులు, పింఛన్‌దారులు హాజరు కావాలన్నారు.

ఈ-పంట నమోదు పూర్తి చేయండి

ఉరవకొండ: ఈ-పంట నమోదు ప్రక్రియను ఈనెల 14లోగా పూర్తి చేయాలని మండల వ్యవసాయ శాఖ అధికారిణి శశికళ సూచించారు. శుక్రవారం మండలంలోని బూదగవి, రేణుమాకుపల్లిలో ఆర్‌బీకేలను పరిశీలించిన అనంతరం క్షేత్రస్థాయిలో ఈ-పంట నమోదు కార్యక్రమాన్ని ఏఓ పర్యవేక్షించారు.

విడపనకల్లు: ఈ-క్రాప్ బుకింగ్‌ను వేగవంతం చేయాలని ఏడీఏ పద్మజ సూచించారు. మంగళవారం విడపనకల్లు ఆర్‌బీకేలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఏడీఏ మాట్లాడారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి పెన్నయ్య, ఏఈఓ రాఘవేంద్ర, వీఏఏలు, ఎంపీఈఓలు తదితరులు పాల్గొన్నారు.

జీవీఎస్ఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

ఉరవకొండ: స్థానిక రూరల్ సీఐ కార్యాలయంలో గిరిజన విద్యార్థి సంక్షేమ సంఘం 2023 క్యాలెండర్లను రూరల్ సీఐ శేఖర్ శుక్రవారం ఆవిష్కరించారు. జీవీఎస్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం నాయక్ జెడ్పీ మాజీ సభ్యుడు తిప్పయ్య, జీవీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాలాజీనాయక్, జిల్లా అధ్యక్షుడు ధనంజయ, రాష్ట్ర నాయకుడు కృష్ణ పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

డి హీరేహాళ్(రాయదుర్గం): డి హీరేహాళ్ మండలంలోని హిర్దేహాల్‌లో ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఓవర్‌లోడ్ కారణంగా తరచూ తాగునీటి మోటర్ కాలిపోవడం, సరఫరాలో తీవ్ర అంతరాయం కలగడం, ఆలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న కల్యాణమంటపానికి నీటి కొరత ఏర్పడటం లాంటి కారణాలు తరచూ వెంటాడేవి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కార మార్గం చూపాలని రెండు రోజుల క్రితం డి హీరేహాళ్ పర్యటనకు వచ్చిన ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి దృష్టికి మండల నాయకుల సమక్షంలో స్థానికులు తీసుకెళ్లారు. విప్ సమస్యను ట్రాన్స్‌కో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కేవలం 24 గంటల వ్యవధిలోనే ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టడంతో ఆ గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ కాపు రామచంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

గుండ్లపల్లి మీదుగా బస్సులు

రాయదుర్గంటౌన్: ప్రయాణికుల సౌకర్యార్థం గుండ్లపల్లి మీదుగా కళ్యాణదుర్గం, రాయదుర్గానికి రెండు బస్సు సర్వీసులు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ సురేష్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాయదుర్గం నుంచి ఉదయం 6.45 గంటలు, 9.45 గంటలకు, మధ్యాహ్నం 12.15 గంటలకు, 1 గంటకు గుండ్లపల్లి మీదుగా కళ్యాణదుర్గానికి బస్సు బయల్దేరుతుంన్నారు. అలాగే కళ్యాణదుర్గం నుంచి ఉదయం 8.15 గంటలకు, 11.15 గంటలకు, మధ్యాహ్నం 2 గంటలకు, 2.30 గంటలకు, సాయంత్రం 5.45 గంటలకు గుండ్లపల్లి మీదుగా రాయదుర్గానికి బస్సు బయల్దేరుతుందన్నారు.

విత్తన వరి పరిశీలన

కణేకల్లు: కణేకల్లు వ్యవసాయ విత్తనోత్పత్తిక్షేత్రంలోని పీడీడీఎఫ్ ఫారంలో 67.50 ఎకరాలు, ఎస్ఎస్ఎంఎఫ్ ఫారంలో 72.50 ఎకరాల్లో సాగు చేసిన విత్తన వరిని ఏపీ సీడ్స్ అధికారులు శుక్రవారం పరిశీలించారు. జిల్లా ఏపీ సీడ్స్ మేనేజర్ ధనలక్ష్మి, గుంటూరు జిల్లా మేనేజర్ సుబ్బయ్య, గన్నవరం జిల్లా మేనేజర్ అనిత, రాష్ట్ర విత్తన ధృవీకరణ సంస్థ అధికారులు విశ్వనాథ్‌లు బీపీటీ-5204 విత్తన వరితోపాటు, ఎన్‌డీఎల్‌ఆర్-7 విత్తన వరి నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చాక విత్తన సేకరణ ప్రారంభిస్తామన్నారు.

పేదల పాలిట దేవుడు సీఎం జగన్

- పింఛన్ల పంపిణీలో మంత్రి ఉషశ్రీచరణ్



కుందుర్పి: పింఛన్లు పంపిణీ చేస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్



బ్రహ్మసముద్రం: సంక్షేమ పథకాలు వివరిస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్

కుందుర్పి: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో కుల మతాలకు అతీతంగా పేదలకు అపన్న హస్తం అందించి వారి పాలిట దేవుడుగా నిలిచారని స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీచరణ్ అన్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఎంపీపీ కమలమ్మ అధ్యక్షతన మంత్రి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అవ్వ, తాత, వికలాంగులు, వితంతువులు తదితర 64 లక్షల మందికి ప్రతి నెలా ఒకటో తేదీనే పింఛన్లు అందిస్తూ పేదల పక్షపాతిగా నిలిచారన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. అధికారం కోసం చంద్రబాబు సీఎంపై అమాయకుల చేత బలవంతంగా అసత్య ఆరోపణలు చేయిస్తున్నాడని మండిపడ్డారు. బీటీపీ కాలువ పేరుతో అప్పట్లో పనులు ప్రారంభించి రూ.కోట్లు దండుకున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే వైఎస్సార్‌సీపీని అఖండ మెజారిటీతో గెలిపించి, సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు బీజప్ప, శ్రీలక్ష్మి, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పాలాక్షి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, సింగిల్‌విండో అధ్యక్షుడు వన్నూర్‌రెడ్డి, ఎంపీటీసీ గంగమ్మ, జెడ్పీ మాజీ సభ్యుడు రాజగోపాల్, సర్పంచ్‌లు మారుతేశ్వరి, మహదేవమ్మ, జగన్, అతావుల్లా, గంగాధర, ఎంపీడీఓ నారాయణస్వామి, నాయకులు మర్చంట్ గోపాల్, బొమ్మలింగ, లింగప్ప, రామూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశీస్సులే జగనన్నకు బలం

బ్రహ్మసముద్రం: ప్రజల ఆశీస్సులే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి బలమని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖమంత్రి ఉషశ్రీచరణ్ అన్నారు. శుక్రవారం మండలంలోని పాలవెంకటాపురం, గొల్లలదొడ్డి, జింకలదొడ్డి గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. మంత్రి ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేశారు. మంత్రి మాట్లాడుతూ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని చూసి ఓర్చుకోలేక టీడీపీ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తు.. ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఎన్ని కుట్రలు చేసినా సీఎం జగనన్నకూ ప్రజలందరి ఆశీస్సులు మెండుగా ఉన్నాయన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో లంచాలు లేనిదే పథకాలు ఇచ్చేవారుకాదని గుర్తుచేశారు. అనంతరం పాలవెంకటాపురంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంత్రి సందర్శించారు. పాఠశాలలో సౌకర్యాలపై విద్యార్థులను ఆరా తీశారు. ఉదయం 9.10 గంటలైనా ఉపాధ్యాయులు విధులకు హాజరు కాకపోవడంతో.. వారిపై చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ చంద్రశేఖర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బసవరాజు, రైతుసంఘం అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, సర్పంచ్‌లు రత్నమ్మ, అంజినమ్మ, శెట్టిగారి మంజునాథ, రామ్మోహన్, ఎంపీటీసీలు వరలక్ష్మి, బూషప్ప, నరసింహులు, డీలర్ల సంఘం అధ్యక్షుడు ఎర్రిస్వామి, నాయకులు పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి, నజీర్, నరసింహులు, నాగభూషణ, శివన్న, అయ్యన్న, లక్ష్మీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటా సంక్షేమ ఫలాల వెల్లువ

కుందుర్పి: వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో ప్రతి ఇంటా సంక్షేమ ఫలాల వెల్లువ కొనసాగుతోందని మంత్రి ఉషశ్రీ చరణ్ అన్నారు. శుక్రవారం సాయంత్రం మండలంలోని ఎస్.మల్లాపురం లో మంత్రి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రాష్ట్రంలో ప్రజల నుంచి వస్తోన్న ఆదరణను చూసి ఓర్వలేక టీడీపీ నాయకులు బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని, వాటిని ప్రజలు తిప్పికొట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ కమలమ్మ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, వైస్ ఎంపీపీ బీజప్ప, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పాలాక్షి, సింగిల్‌విండో అధ్యక్షుడు వన్నూర్‌రెడ్డి, సర్పంచ్ మహదేవమ్మ, నాయకులు నరసింహులు, దేవేంద్ర, మల్లప్ప, బుజ్జీనాయక్, గోపాల్ నాయక్, మరిస్వామినాయక్, డ్యాక్యానాయక్, తిప్పేస్వామి, బొమ్మలింగ, ఈ.రాము తదితరులు పాల్గొన్నారు.

రూ.2 కోట్లతో కొర్రకోడులో అభివృద్ధి పనులు



సంక్షేమ బుక్‌లెట్‌ను అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి

కూడేరు: కొర్రకోడులో సుమారు రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి అన్నారు. శుక్రవారం కొర్రకోడులో ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. తొలుత ఆయన చెత్తతో సంపద తయారీ కేంద్రాన్ని ప్రారంభించారు. అలాగే నిర్మాణంలో ఉన్న హైస్కూల్ భవనాన్ని పరిశీలించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేసి ఆయా కుటుంబాలు పొందిన లబ్ధి గురించి వివరించారు. అలాగే సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన అనంతరం కొర్రకోడు పంచాయతీ ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా సుమారు రూ.12 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. జల జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కొళాయి ఏర్పాటుకు సుమారు రూ.57 లక్షలు మంజూరైందన్నారు. రూ.1.86 కోట్లతో హైస్కూల్ భవన నిర్మాణం జరుగుతోందన్నారు. ఆర్బీకే, హెల్త్ సెంటర్, సచివాలయ భవన నిర్మాణాలకు సుమారు రూ.96 లక్షలు నిధులు మంజూరు కాగా పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. ఇవన్నీ టీడీపీ నేతలు, యెల్లో మీడియాకు కనపడ లేదా అంటూ మండిపడ్డారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ చంద్రశేఖర్, ఎంపీటీసీ సభ్యుడు శివలాల్ రెడ్డి, ఎంపీపీ నారాయణరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు సర్దార్ వలి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాజశేఖర్, నేతలు గంగాధర్, వెంకటరామిరెడ్డి, లాలెప్ప, జయరాం, వెంకటేష్, విజయమ్మ, దేవేంద్ర, రామచంద్రారెడ్డి, సిద్ధారెడ్డి, హనుమంత రెడ్డి, మదన్‌మోహన్‌రెడ్డి, ఏఓ నవత, హౌసింగ్ ఏఈ శేఖర్, పీఆర్ ఏఈ శ్రీనివాసులు, ఏపీఓ తులసీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరిక

కూడేరు మండలంలోని చోళసముద్రంలో టీడీపీకి ఎదురు ఎబ్బ తగిలింది. 10 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీ తీర్థం పుచ్చుకున్నాయి. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర రెడ్డి సమక్షంలో అనంతపురంలోని ఆయన స్వగృహంలో టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీలోకి చేరారు. వారందరికీ ఆయన కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కురుబ నారాయణస్వామి, కురుబ వెంకటేశులు, రామాంజనేయులు, కురుబ పర్వతప్ప, నాగేంద్ర, శ్రీరాములుతో పాటు మరి కొంత మంది ఉన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నారాయణ రెడ్డి, నాయకులు తుప్పటి హరీష్, ఎర్రిస్వామి, పెన్నోబులేసు దేవేంద్ర, రామచంద్రారెడ్డి, బాలగంగాధర్, శివన్న, సుధాకర్, లోకనాథ్ స్వామి, వెంకటేష్, శీనా సంజీవరాయుడు, శివ, రవి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీఎఫ్‌సీఎస్ సెంటర్లతో రైతుల సంక్షేమం



నింబగల్లులో ఎంపీఎఫ్‌సీఎస్ సెంటర్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న దృశ్యం

ఉరవకొండ: రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్లను ఏర్పాటు చేస్తోందని సబ్ డివిజనల్ కోఆపరేటివ్ ఆఫీసర్ రవికుమార్, ఉరవకొండ పీఏసీఎస్ చైర్మన్ వడ్ల షేక్షావలి తెలిపారు. శుక్రవారం ఉరవకొండ పట్టణంతోపాటు మండలంలోని నింబగల్లు గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఎంపీఎఫ్‌సీఎస్ సెంటర్లను వారు పరిశీలించారు. సబ్ డివిజనల్ కోఆపరేటివ్ ఆఫీసర్ రవికుమార్ మాట్లాడుతూ ఉరవకొండ పీఏసీఎస్ సెంటర్ పరిధిలో ఉరవకొండలో రెండు, నింబగల్లు-1, షేక్షానుపల్లి-1, వెలిగొండ-1, బూదగవి-1, ఆమిద్యాల పీఏసీఎస్ పరిధిలో ఆమిద్యాల-2, రాకెట్ల-2, కొకుంట్ల-2, మోపిడి-1, చిన్నముష్టూరు-1, రాయంపల్లి-1, నెరిమెట్ల-1లో ఒక్కో సెంటర్‌కు రూ.40 లక్షల చొప్పున నాబార్డు ద్వారా నిధులు మంజురయ్యాయన్నారు. ఈ సెంటర్లన్నీ వేగవంతంగా పూర్తి చేసి రైతులు పండించిన పంటలను భద్రపరిచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఉరవకొండ పీఏసీఎస్ డైరెక్టర్లు బ్యాళ్ల ప్రసాద్, చిదంబరి, సీఈఓ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ సలహా మండలి సభ్యుడికి సన్మానం



రాజశేఖర్‌రెడ్డిని సన్మానిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఉరవకొండ: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ సలహా మండలి (ఏపీ అగ్రి అడ్వైజరీ బోర్డు) సభ్యుడిగా ఎన్నికైన వజ్రకరూరు మండలం కమలపాడుకు చెందిన టి.రాజశేఖర్‌రెడ్డిని శుక్రవారం ఉరవకొండ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు సన్మానించారు. వజ్రకరూరులోని రాజశేఖర్‌రెడ్డి స్వగృహంలో సర్పంచ్ మోనాలిసా, మండల కార్యదర్శి రాజు, చాబాల సర్పంచ్ మల్లెల జగదీష్, నాగలక్ష్మి, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ కిరణ్‌కుమార్, వైఎస్సార్‌సీపీ నాయకులు గోవిందు, ప్రభుదాస్, ప్యాపిలి కిష్టప్ప, భీమప్ప తదితరులు రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యుడు రాజశేఖర్‌రెడ్డి, వారి సతీమణి మాజీ ఎంపీపీ శైలజారెడ్డిని సత్కరించారు.

మహిళలను గౌరవించాలి



రమావత్ జ్యోతిబాయిని సన్మానిస్తున్న కులసంఘాల నాయకులు

రాయదుర్గం రూరల్: అన్ని రంగాల్లో రాణిస్తూ ప్రత్యేకతను చాటుకుంటున్న మహిళలను సముచిత స్థానంతో గౌరవించాలని వివిధ కులసంఘాల నాయకులు అన్నారు. స్థానిక ఆర్ అండ్‌బీ అతిథి గృహంలో ఇటీవల బంజారా సంఘం తాలూకా అధ్యక్షురాలిగా ఎన్నికైన మండలంలోని అవులదట్ల గ్రామానికి చెందిన రమావత్ జ్యోతిబాయిని శుక్రవారం వారు సన్మానించారు. కార్యక్రమంలో బీఎస్పీ తాలూకా అధ్యక్షుడు ఉలుగప్ప, మహిళా అధ్యక్షురాలు గంగమ్మ, దొమ్మర సంఘం అధ్యక్షుడు రామకృష్ణ, ఎమ్మార్పీఎస్ నాయకులు హరగోపాల్, వన్నూరుస్వామి, ఏవైఎస్ఎఫ్ నాయకులు కుమార్ నాయక్, అంజి, ఉలిగమ్మ, ఎల్లమ్మ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుడికి వైఎస్సార్ పింఛన్ కానుక



టీడీపీ నాయకుడికి పింఛన్ అందజేస్తున్న సచివాలయ ఉద్యోగులు, వైఎస్సార్‌సీపీ నేతలు

రాయదుర్గం రూరల్: అభివృద్ధి , సంక్షేమం రెండు కళ్లుగా పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై ఓ వైపు టీడీపీ నాయకులు అక్కసు వెళ్లగక్కుతుంటే మరో వైపు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రాజకీయాలకతీతంగా టీడీపీ నాయకులకు సైతం పథకాలను అందజేసి పారదర్శకతను చాటుకుంటోంది. మండలంలోని జుంజురాంపల్లి సచివాలయ పరిధిలోని మలకాపురం గ్రామానికి చెందిన మాజీ స్టోర్ డీలర్ , టీడీపీ నాయకుడు గొల్ల శివప్పకు సచివాలయ సిబ్బంది, వైఎస్సార్‌సీపీ నాయకులు శుక్రవారం వైఎస్సార్ పింఛన్ కానుక అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మఠం సురేష్ , బూత్ కన్వీనర్ కొల్లప్ప, నాయకులు మల్కాపురం నాగరాజు, గోపాల్ , గిడ్డన్న తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని ఆయతపల్లి గ్రామంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి ఐదుగురికి కొత్తగా మంజూరైన పింఛన్లను ఉపసర్పంచ్ రామకృష్ణారెడ్డి, బూత్ కన్వీనర్ గోపాల్ రెడ్డి, ఎర్రిస్వామితో కలసి పంపిణీ చేశారు.

వాటర్ షెడ్ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



డి.కొండాపురం గ్రామంలో పనులను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు మల్లికార్జున

రాయదుర్గం రూరల్: వాటర్ షెడ్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ సభ్యుడు హొన్నె మల్లికార్జున తెలిపారు. మండలంలోని డి.కొండాపురం గ్రామంలో ఆయన పీఎంకేఎస్‌వై ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీవిద్య ఆధ్వర్యంలో సర్పంచ్ సుధాకర్, ఎంపీటీసీ శివప్పతో కలిసి శుక్రవారం వాటర్‌షెడ్ పనులకు ఆయన శ్రీకారం చుట్టారు. భూగర్భ జలాలను పెంపొందించడానికి వాటర్ షెడ్ పథకం రైతులకు ఎంతో దోహదపడుతుందన్నారు. పీఓ శ్రీవిద్య మాట్లాడుతూ డబ్ల్యూడీసీ, పీఎంకేఎస్‌వై ఆధ్వర్యంలో వాటర్ షెడ్ పథకాల అమలు కోసం ప్రాజెక్ట్ పరిధిలోని కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గాల్లో సర్వే చేసి 5 గ్రామాలను ఎంపిక చేశామన్నారు. ఐదేళ్ల పాటు 3,199 హెక్టార్లలో సహజ వనరుల అభివృద్ధికి చేపట్టే పనుల కోసం రూ.8.95 కోట్ల నిధులు మంజూరయ్యాయన్నారు. సహజ వనరుల యాజమాన్యంలో భాగంగా ఈ పథకం ద్వారా నీటి కుంటలు, కందకాల తవ్వకం, చెక్‌డ్యాంల నిర్మాణం, రాక్‌ఫిల్ డ్యాం, ఫారంపాండ్ నిర్మాణం, వాగులు, వంకలు, రోడ్ల కిరువైపులా మొక్కలు నాటి సంరక్షించడం తదితర పనులు చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు రామన్న యాదవ్, వాటర్ షెడ్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు, జేఈ శ్రీరాములు, టీఓలు ఈరన్న , ఈశ్వరప్ప , రైతులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ భవనం పరిశీలన



న్యాయవాదులతో మాట్లాడుతున్న ఎంపీ తలారి రంగయ్య

కళ్యాణదుర్గం: స్థానిక రెవెన్యూ కార్యాలయ ఆవరణలో ఎంపీ నిధులతో చేపట్టిన బార్ అసోసియేషన్ భవన నిర్మాణాన్ని ఎంపీ తలారి రంగయ్య పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఆదర్శంగా ఉండేలా భవనాన్ని నిర్మించాలని న్యాయవాదులకు సూచించారు. అనంతరం సబ్ జైలులో రిమాండ్‌లో ఉన్న వైఎస్సార్ సీపీ నాయకుడు రేవన్నను ఎంపీ పరామర్శించారు. కార్యక్రమంలో న్యాయవాదులు దాదాఖలందర్, సంపత్‌కుమార్, కృష్ణమూర్తి, ఎర్రిస్వామి, రామాంజనేయులు, నాయకులు గోళ్ల సూరి, టైలర్ శీను, ఎంఎస్ హనుమంతరాయుడు, నారాయణస్వామి, తిప్పేస్వామి, ఇబ్రహీం, దొడగట్ట సూరి తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆయన మండలంలోని మల్లికార్జునపల్లి ఆంజనేయ స్వామి ఆలయంలో జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మతో కలసి పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బోయ తిప్పేస్వామి, గోళ్ల సూరి, తిప్పేస్వామి పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కొనసాగుతున్న రికార్డుల తనిఖీ

కణేకల్లు: కణేకల్లు అగ్రికల్చర్ ఫారంలో నాలుగో రోజు శుక్రవారం కూడా రికార్డుల తనిఖీ కొనసాగింది. ఆడిటర్లు యోగానందరెడ్డి, మాధవి, రాంబాబు, అన్నపూర్ణ రికార్డులను తనిఖీ చేశారు. పంటసాగు కోసం వెచ్చించిన ఖర్చులు, ఆదాయం, ఇతర ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన రికార్డులను వారు క్షుణంగా పరిశీలించారు. శనివారం కూడా ఆడిట్ కొనసాగనుందని ఆడిటర్లు తెలిపారు.

పశువులకు లంపీస్కిన్ వ్యాక్సిన్

రాయదుర్గంటౌన్: పట్టణంలో అనేక పశువులకు లంపీ స్కిన్ వైరస్ వ్యాపించడంతో మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, కమిషనర్ దివాకర్‌రెడ్డి ఆదేశాలతో వైద్యాధికారులు చర్యలు చేపట్టారు. మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది సహకారంతో శుక్రవారం రాత్రి లంపీ వైరస్ సోకిన పశువులకు వైద్యుడు సూర్యనారాయణరెడ్డి వ్యాక్సిన్ ఇచ్చారు. యజమానులు పశువులను రోడ్లపై వదిలేయడంతో వైరస్ మరికొన్ని పశువులకు వ్యాప్తి చెందుతోంది. ఈనేపథ్యంలో చర్యలు చేపట్టామని, రోజూ వీలైనన్ని పశువులను పట్టుకుని వ్యాక్సిన్‌తోపాటు చికిత్స అందజేయనున్నట్లు శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవీంద్రయాదవ్ తెలిపారు.

చెరువు రోడ్డు ఆక్రమణ !

గుమ్మఘట్ట: మండలంలోని గోనబావి గ్రామ సమీపంలో ఉన్న చెరువుకు వెళ్లే మార్గంలో ఉన్న రోడ్డును కొందరు ఆక్రమించుకుని ఇల్లు నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధాన మార్గం నుంచి చెరువు గట్టుపైకి వెళ్లాలంటే ఈ మార్గం ఒక్కటే దిక్కు. చెరువుకు గండి పడినప్పుడు ,మరమ్మతుకు గురైనప్పుడు మెటీరియల్ తరలించాలంటే ఈ మార్గం మీదుగా వెళ్లాల్సిందే. వాహనాలు వెళ్లేందుకు వీలులేకుండా రోడ్డును సైతం ఆక్రమించుకుని ఇల్లు నిర్మిస్తుండడంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి రోడ్డు ఆక్రమణకు గురికాకుండా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయంపై తహసీల్దార్ వేణుగోపాల్‌ను వివరణ కోరగా పరిశీలించి రోడ్డుకు అడ్డంగా నిర్మిస్తే తొలగిస్తామన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

రాయదుర్గం రూరల్: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని మలేరియా యూనిట్ సహాయ అధికారి తిరుపాల్ నాయక్ సూచించారు. మండలంలోని కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వైస్ ప్రిన్సిపాల్ రవికుమార్ అధ్యక్షతన , మహిళా సాధికారత, మైక్రోబయాలజీ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు కిరణ్, ఫరీసా, కోదండరాములు, రాధాకృష్ణ, నారాయణ, గోవర్దన్ పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

బొమ్మనహాళ్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని విష జ్వరాలను వ్యాపింపజేసే దోమలు నివారించుకోవాలని శ్రీధరఘట్ట పీహెచ్‌సీ వైద్యాధికారి కుమారరాజా సూచించారు. శుక్రవారం మండలంలోని గోనేహాళ్ గ్రామంలో వైద్య సిబ్బంది మలేరియా నివారణపై విద్యార్థులతో కలసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి దోమల నివారణ కోసం బ్లీచింగ్ పౌడర్, కిరోసిన్, మలాథియాన్ చల్లించారు. కుండల్లో నిల్వ ఉన్న నీటిని శుభ్రం చేశారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త వెంకటరమణ, ఎంఎల్‌హెచ్‌పీ గౌతమి, ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

నీటి సమస్య తలెత్తకుండా చర్యలు

కూడేరు: మండలంలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపడతామని ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ జోహార్ కుమార్ తెలిపారు. మండలంలోని ఉదిరిపికొండ తండాకు ఉరవకొండ తాగునీటి ప్రాజెక్ట్ ద్వారా సక్రమంగా నీరు సరఫరా కావడం లేదని ప్రజలు ఫిర్యాదు చేయడంతో శుక్రవారం ఆయన ఆ గ్రామాన్ని సందర్శించారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ ఫాతిమా, సూపర్ వైజర్ మంజునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శివుడికి అన్నాభిషేకం

రాయదుర్గంటౌన్: పట్టణంలోని శివాలయాల్లో శుక్రవారం ధనుర్మాస పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ధనుర్మాసం ఆరుద్రోత్సవాన్ని పురస్కరించుకుని శంకరమఠం, జంబుకేశ్వరస్వామి, నగరేశ్వరస్వామి, చంద్రమౌళేశ్వర స్వామి, చన్నవీరస్వామి, మార్కెండేయస్వామి ఆలయాలతోపాటు ఇతర శివాలయాల్లో శివుడికి అన్నాభిషేకం, ఏకాదశవార రుద్రాభిషేకం, బిల్వాస్తోత్రం, మహాన్యాస పారాయణం, పంచామృతాభిషేకం చేపట్టారు. అలాగే పట్టణంలోని ప్రసన్నవేంకటరమణస్వామి ఆలయంలో ప్రత్యేక ధనుర్మాస పూజలకు శుక్రవారం తెల్లవారుజామున నిర్వహించారు.

స్కూల్ కమిటీ చైర్మన్ మృతి

కూడేరు: మండలంలోని జయపురం ప్రాథమిక పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ నాయకుడు ఓబుళపతి(32) శుక్రవారం ఉదయం గుండెపోటుతో మృతిచెందాడు. అతడికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ నేతలు మృతదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

పేకాట స్థావరంపై దాడి

విడపనకల్లు: మండల పరిధిలోని హంచనహాల్ గ్రామ సమీపంలో ఉరవకొండ సీసీఐ శేఖర్, విడపనకల్లు ఇన్‌చార్జి ఎస్ఐ వెంకటస్వామి సిబ్బందితో కలసి శుక్రవారం పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించారు. 14 మంది జూదరులను అదుపులోకి తీసుకుని రూ.2,06,110 స్వాధీనం చేసుకున్నారు. అలాగే నాలుగు ద్విచక్ర వాహనాలు, కర్ణాటక మద్యం సీజ్ చేశారు .